# జూన్, 2016 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

---

- తేలికపాటి జిగురు మట్టి నేలల్లో ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలంటే ఆ నేలల్లో, మొక్కలు నాటటానికి తీసిన గుంటల్లో తీసిన మట్టి, ఇసుక మరియు సేంద్రియ పదార్థాలను 1:1:1 నిష్పత్తిలో కలిపిన తరువాత మాత్రమే మొక్క నాటుకోవాలి.

- ఆయిల్ పాం మొక్క అడుగు భాగాన ఎండిన మరియు తెగులు సోకిన ఆకులను మాత్రమే తీసివేయాలి.ఎక్కువ ఆకులను తొలగించకూడదు. ఎక్కువ ఆకులను తొలగించినట్లయితే పెరుగుదల తగ్గి, దిగుబడి తగ్గే అవకాశం ఉంది. కావున మొక్కపై సరాసరి 35 ఆకులు ఉండేట్లు చూడాలి.

- ఆయిల్ పాంను సాగు, నీటి వసతి వున్ననేలల్లో ఏ కాలంలో నైనా నాటుకోవచ్చు. అయితే, వర్షాకాలం (జూన్-డిసెంబర్) అనుకూలమైనది.

- ఆయిల్ పాం మొక్కలను రెండు అడుగుల పొడవు, వెడల్పు మరియు లోతు తీసిన గుంటల్లో నాటుకోవాలి.

- ఆయిల్ పాం మొక్క నాటేటప్పుడు గుంటలోని మట్టిలో 400 గ్రా.ల సింగిల్ సూపర్ ఫోస్ఫేట్, 50 గ్రా.ల ఫోరేట్ మరియు ఒక తట్టడు పేడ ఎరువు కలిపిన పిదప మొక్క నాటుకోవాలి.